క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో శ్రీరుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాలస్వామి బ్రహోత్స వాలు ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమ య్యాయి. వేదపండితులు నరసింహాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రా లు చదువుతూ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు అరుట్ల మాధవమూ ర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

కమలాపూర్ : మండలంలోని ఉప్పల్, కరీంన గర్ జిల్లా జమ్మికుంట రైల్వేస్టేషన్ల మధ్య భీంప ల్లి రైల్వే గేట్ సమీపంలో రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి (40) ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్టు రామగుం డం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మృ తుడు నలుపు, తెలుపు, బ్లూ కలర్ అడ్డగీతల డిజైన్ హాఫ్ టీచర్ట్, నలుపు రంగు షార్ట్ (నిక్కరు) ధరించి ఉన్నాడు. అలాగే నలుపు రంగు తల వెంట్రుకలు, చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడు. మృతుని వద్ద ఆధారాలు దొర కలేదు. మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపర్చినట్టు పేర్కొన్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు సెల్ నంబర్ 9440700039, 9949304574లో సంప్రదించాలని కోరారు.

'కేటీఆర్ సభను విజయవంతం చేయాలి'

ఎల్కతుర్తి : ఈనెల 5న హుస్నాబాద్ మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో నిర్వహించ నున్న కేటీఆర్ బహిరంగ సభను విజయవం తం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్ నాయకులను, కార్యకర్తలను కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పాలన, రానున్న ఎన్నికల నేపథ్యంలో అనుస రించాల్సిన పంథా, ఇతర అంశాలపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుం చి పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని ఆకాంక్షించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, రైతు సమన్వయ సమితి మం డల అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, శేషగిరి, పిట్టల మహేందర్, గుండా ప్రతాప్, వెంకటేష్, సూరయ్య, అల్లకొండ రాజు, సాతూరి చంద్ర మౌళి, సాతూరి వెంకన్న పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల బలోపేతమే ధ్యేయం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్

కమలాపూర్ : ఎంఎస్పీ, ఇతర అనుబంధ సం ఘాలను బలోపేతం చేయడమే ధ్యేయంగా వాటికి గ్రామ, మండల, జిల్లా కమిటీలు నిర్మిం చాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శం కర్ సూచించారు. ఆ పార్టీ అనుబంధ సం ఘాల గ్రామ కమిటీల నిర్మాణం కోసం 'పల్లెకు పోదాం పదండి' నినాదంతో చేపట్టిన 50 రోజుల కార్యాచరణలో భాగంగా మండలం లోని గోపాల్‌పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయ కులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబం ధ సంఘాల కమిటీలను నియమించాలని స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రతిఒక్కరూ పట్టుద లతో పని చేయాలని సూచించారు. పార్టీ అను బంధ సంఘాలు బలంగా ఉంటే సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్మించవచ్చని, కార్యాచరణను సమర్థవంతంగా చేపట్ట వచ్చని తెలిపారు. సమావేశంలో ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ శనిగరపు రవీందర్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా కుంకుమ పూజ

ఖిలా వరంగల్: శ్రీవాసవీమాత జయంతి సం దర్భంగా ఆదివారం వరంగల్ రైల్వేగేట్ ప్రాం తం శివనగర్‌లోని ఆర్యవైశ్య భవనంలో కన్యకా పరమేశ్వరీ కుంకుపూజను శాస్త్రోక్తంగా జరిగిం ది. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి శివరామకృష్ణ చార్యులు , వెంకటేశ్వర చార్యులు ఆధ్వర్యంలో కుంకుమ పూజను నేత్ర పర్వంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళ లు పూజాసామాగ్రితో తరలివచ్చి పూజలు చేశారు.లోక కళ్యాణార్థమే కన్యకాపరమేశ్వరి పూజలు నిర్వహించామని ఆర్యవైశ్యసంఘ అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీరాంరాజేష్, రావికంటి అశోక్, శైలజ, రావికంటి శ్రీదేవి, మంచాల రాణి, కృష్ణవేణి, రాధిక పాల్గొన్నారు.

ప్రజాచైతన్యం కోసమే 'మన్ కీ బాత్'

- బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే జయపాల్

దామెర : దేశాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకే ప్రధాని మోడీ 'మన్ కీ బాత్' కార్యక్రమం చేపట్టారని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జయపాల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్ర మాన్ని మండల కేంద్రంలోని 116వ బూత్‌లో ఆదివారం ఆయన వీక్షించారు. అనంతరం జయ పాల్ మాట్లాడారు. వందో ఎడిసోడ్ విజయవంతం గా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలతో రేడియో ద్వారా సంభాషిస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు మోడీ కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా దేశంలోని సామాన్య, అసమాన్య గాథలను ప్రస్తావించడం ద్వారా పౌరులపై ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, దళితమోర్చా జిల్లా



దామెర : 'మన్ కీ బాత్'ను వీక్షిస్తున్న జయపాల్

ఉపాధ్యక్షుడు వేల్పుల సుధాకర్, నియోజకవర్గ కోక న్వీనర్ మాదారపు రతన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల రాజ్‌కుమార్, గన్ను సతీష్, నాయకులు ఎక్కలదేవి రమేష్, బెజ్జం రమేష్, మేరుగు శ్రీను, బత్తిని సమ్మకొమురు, నూకల రాజాలు, పోతుల బాబురావు, కన్నె కొమురయ్య, గూగూరు బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామంలో 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు,



శాయంపేట : పత్తిపాకలో..

కార్యకర్తలు, ప్రజలు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి మాట్లా డారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కార్య క్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరహ రిశెట్టి రామకృష్ణ, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు చిట్టిరెడ్డి మల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్‌రెడ్డి, నాయకులు పొన్నం సాంబయ్య, సుధాక ర్, స్వరూప, సంజీవరావు, మొగిలి పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

ఐనవోలు : మండలంలోని కక్కిరాలపల్లి గ్రామం లోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నేటి (సోమవారం) నుంచి శనివారం వరకు అధ్యయ నోత్సవం, పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వ హించనున్నట్టు ఆలయ అర్చకుడు పరాశరం జయ కృష్ణమాచార్యులు తెలిపారు. ఆలయంలో సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేడు సాయంత్రం అధ్యయన ఉత్సవ ఆరంభం, తోల క్కం, 2న ఉదయం ప్రబంధ సేవాకాలం, సాయం త్రం నమ్మాళ్వార్ పరమపదోత్సవం, 3 ఉదయం శాత్తుమరైతో అధ్యయనోత్సవం పూర్తవుతుందని తెలిపారు. అలాగే 3 సాయంత్రం ద్వారా తోరణం, విష్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహ వాచనం, రక్షా బంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణతో బ్రహ్మోత్సవ ఆరంభం, 4 ఉదయం కళాశారాధన, అగ్ని ప్రతిష్ఠ, ధ్వజా రోహణం, గరుడ ముద్దలు వేయుట, సాయంత్రం నృసింహ జయంతిని పుర స్కరించుకుని ఉత్సవ మూర్తికి అభిషేకం, నిత్య హోమం, బలిహరణం, దేవతాహ్వానం, అర్చన, 5న ఉదయం శ్రీలక్ష్మీనర్సింహస్వామి జన్మ నక్షత్రం (స్వాతి) సందర్భంగా ధ్రువమూర్తులకు (మూలవ రులకు) అభిషేకం, నిత్యహోమం, సాయంత్రం శ్రీలక్ష్మీనరసింహ స్వామి, శ్రీ పద్మావతి అలర్‌మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి, శ్రీ గోదాకృష్ణు లు, శ్రీ సీతారామచంద్ర స్వామిలకు కళ్యాణం, రాత్రి పురవీధుల్లో ఊరేగింపు, 6న ఉదయం మహా పూర్ణాహుతి, చక్రస్నానం, సాయంత్రం ద్వాదశా రాధనలు, శ్రీపుష్పయాగం, ధ్వజపట ఉద్వాసన, పవళింపు సేవ, పుష్పోత్సవం, ఏకాంత సేవ, తీర్థ ప్రసాద గోష్ఠితో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ఎల్కతుర్తి : విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎద గాలని ఏకేవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, కరస్పాండెంట్ సుదర్శన్‌రెడ్డి ఆకాంక్షిం చారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని ఏకేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనం గా నిర్వహించారు. విద్యార్థులు పరీక్షల్లో సమర్థత చాటి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతులుగా ఎదిగితేనే సార్థకత ఉంటుందని తెలిపారు. విద్యార్థు లను ఆ దిశగా తీర్చిదిద్దే దిశగా యాజమాన్యం, అధ్యాపకవర్గం పాటుపడుతోందని చెప్పారు.

కష్టపడి చదవాలి : బలగం సినిమా ఫేమ్ సుధాకర్‌రెడ్డి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బలగం కొమురయ్య పాత్రదారి సుధాకర్‌రెడ్డి అక్షాంక్షించారు. వార్షికోత్సవ సమావే శానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బలగం సినిమాలోని అన్ని సన్నివేశాలు, పాత్రలు



సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, తదితరులు

సమాజానికి ఉపయోగపడేవేనని తెలిపారు. సినిమాను ఆదరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల బృందం సుధాకర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసింది. కార్యక్రమంలో ఎస్సై మహేందర్, వైస్ ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ చిత్రపటానికి నివాళి



పరకాల : పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, అభ్యుదయవాది శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయ ఆవరణలో శ్రీశ్రీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు మడి కొండ శ్రీను మాట్లాడారు. సమాజాన్ని మేల్కొల్పే లా రచనలతో యువతను చైతన్యవంతం చేశాడం టూ శ్రీశ్రీని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, దామెర మొగిలి, శనిగ రపు రజని, పీఏసీఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, నాయకులు శనిగరపు నవీన్, బండి సదానందం, దుంపేటి నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

కమలాపూర్ : శ్రీ రేణుకా ఎల్లమ్మ ఉత్సవాల్లో భాగం గా మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులానికి చెం దిన మహిళలు బోనాలు తలపైకెత్తుకుని డప్పుచ ప్పుళ్ల మధ్య ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని పోచమ్మ తల్లికి బోనాల నైవేద్యం సమ ర్పించి మొక్కులు చెల్లించారు. తమ కుటుంబాలను చల్లంగ చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంగఘం అధ్యక్షుడు పెరుమాండ్ల పరుశ రాములు, డైరెక్టర్లు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వ ర్యంలో ఆ కుల ప్రజలు వారి ఇలవేల్పు అయిన



కమలాపూర్ : బోనాలతో వెళ్తున్న మహిళలు

రేణుకా ఎల్లమ్మ బోనాలను పురస్కరించుకొని ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిం చారు. మహిళలు తలపై బోనాలు పెట్టుకుని కుటుం బీకులతో కలిసి పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు. తమ కుటుం బాలను సల్లంగ చూడాలని వేడుకున్నారు.

ఈదురు గాలులతో భారీ వర్షం

- ఆకాశంలో కమ్ముకున్న కారుమబ్బులు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో ఆదివారం సాయం త్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆకాశం కారుమబ్బులతో కమ్ముకుం ది. రహదారి పూర్తిగా చీకటిమయమైంది. వాహ నాదారులు వాహనాలకు హెడ్‌లైట్లు వెసుకొని నెమ్మ దిగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. అనం తరం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఇప్పటికే వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు అతలాకుతలం అవుతుంటే ఆదివారం సాయంత్రం మళ్లీ కురిసిన భారీ వర్షానికి చేతికందిన పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోయారు. కనీసం పెట్టుబడులు వచ్చే అవకాశం కూడా లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం



ఎల్కతుర్తిలో కురుస్తున్న వర్షం

చేశారు. పలుచోట్ల ఆరబోసిన వరిధాన్యం తడిసింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఎల్కతుర్తి : పాఠశాలలో పూర్వ విద్యార్థులు

ఎల్కతుర్తి : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల అవర ణలో 1997–98 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వేడుకగా నిర్వహించారు. నాటి టెన్త్ విద్యార్థులు కలుసుకుని అప్పటి మధుర స్మృతు లను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం 1997–98లో తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆటపాటల తో సందడి చేశారు. అనంతరం సహపంక్తి భోజనం లో పాల్గొని ఆనంద డోలికల్లో తేలియాడారు. కార్య క్రమంలో తిరుపతిరావు, బంటు రమేష్, కంచెర్ల



శాయంపేట : కొప్పులలో..

శ్రీనివాస్, గడిపె సంపత్, చల్లూరి రఘు, కనుకతాక రాజ్యలక్ష్మీ, సునీత, శ్రీలేఖ, విజయ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని కొప్పుల గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2002–03 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నాన్ని వేడుకగా నిర్వహించుకున్నారు. నాటి స్నేహి తులు, ఉపాధ్యాయులతో కలిసి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. తొలుత ఒక రినొక్కరు అప్యాయంగా పలుకరించుకున్నారు. నాటి గురువులను పూర్వవిద్యార్థులు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

హనుమాన్ చాలీసా పుస్తకాల పంపిణీ



ఆత్మకూరు : హనుమాన్ దీక్ష తీసుకున్న అంజనేయ స్వామి భక్తులకు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో శ్రీ క్లినిక్ అధ్వర్యంలో ముద్రించిన ఆం జనేయస్వామి చాలీసా పుస్తకాలను ఆదివారం పం పిణీ చేశారు. కార్యక్రమంలో అవినాష్, మల్లయ్య, రమేష్, సతీష్, నగేష్, రాజేష్, నరేందర్, గణేష్, బన్నీ మహేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కమలాపూర్ : మండలంలోని గూనిపర్తి గ్రామానికి చెందిన చెర్లపెల్లి సాంబయ్య ఇటీవల మృతి చెంద గా ఆయన కుటుంబానికి కాసగాని జగన్ ఆదివారం రూ.10 వేలు ఆర్థికసాయం అందిం చారు. అలాగే కాసగాని సురేష్ 50 కేజీల బియ్యం సాయం చేశారు. తొలుత సాంబయ్య కుటుంబాన్ని జగన్, సురేష్ పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం శ్రీహరి, నాయకులు చీకట్ల శ్రావణ్, సాదుల వెంకన్న, పసరగొండ పున్నంచందర్, గడ్డం శ్రీను, సాదుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

దామెర : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని దళితబంధు కమిటీ చైర్మన్ గరిగె కృష్ణమూర్తి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలో రూ.32 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అదనపు తర గతి గదుల నిర్మాణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన 'మన ఊరు–మన బడి' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నా యని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందించడంతోపాటు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠ శాలల్లో చదివే వారిలో అత్యధికులు పేదలే అయిన



పనులు ప్రారంభిస్తున్న కృష్ణమూర్తి

క్రమంలో తాగునీటి, అదనపు తరగతి గదులు, ఇతర వసతులు కల్పిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్వాల సుదర్శన్, మాజీ సర్పంచ్ దామెరుప్పుల శంకర్ పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేల చిట్టా వెల్లడించాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సుకుమార్

పరకాల : దళితబంధు పథకం ఇప్పిస్తామంటూ పేద దళితుల దగ్గర లక్షలాది రూపాయలు దండు కుని అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే చిట్టాను వెల్లడిం చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దల సుకు మార్ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసనా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అం దిస్తామని ఊదరగొట్టిన సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అత్యంత పేద దళితుల నుంచి లక్షలాది రుపాయలు దండుకుని అవినీతి పాల్పడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అవినీతి చిట్టా తన దగ్గర ఉందన్న సీఎం కేసీఆర్ చట్టపరమైన చర్యలు తీసుకోకుండా హెచ్చరించి వదిలేయడం ఎంతవరకు సమంజసమన్నారు. దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడ్డ ఎమ్మెల్యే



నిరసన తెలుపుతున్న సుకుమార్, తదితరులు

లను తక్షణమే సస్పెండ్ చేయడంతోపాటు చట్టప్ర కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునేలా రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బొచ్చు అనంత్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు హుమంత్, నాయకులు ఒంటేరు వరుణ్, సాగర్, రమేష్, నిఖిల్, శ్రీకాంత్, సోను తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి కరాటే శిక్షణ తరగతులు

పరకాల : 'క్రియేటివ్ కరాటే దూ' ఆధ్వర్యంలో రేపటి (బుధవారం) నుంచి ఉచిత కరాటే శిక్షణ తర గతులు నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ వ్యవస్థాపకుడు మాడ సంపత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగేళ్ల వయస్కులైన బాలలకు ప్రత్యేక శిక్షణ ఉం టుందని పేర్కొన్నారు. నాన్‌చాక్స్, స్టిక్, స్వార్డ్స్, సెల్ఫ్ డిఫెన్స్‌ల్లో తర్ఫీదు ఇవ్వనున్నట్టు వివరిం చారు. పూర్తి వివరాల కోసం సెల్ నంబర్ 9849428929లో సంప్రదించాలని కోరారు.

పచ్చిరొట్ట ఎరువుల వినియోగంతో లాభాలు

శాయంపేట : పచ్చిరొట్ట ఎరువులను వినియోగిస్తే పంట దిగుబడి పెరిగి అధిక లాభాలు వస్తాయని మారి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి షేక్ గౌస్ రైతులకు తెలిపారు. మండలంలోని జోగంపల్లి గ్రామంలో ప్రజ్వల్ సొసైటీ ఆధ్వర్యంలో నేలలో పోషక లోపా లు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై ఆదివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట ఎరువులు తయారు చేసుకుని తద్వారా నేలలకు ఎక్కువ పోషకాలు అందించవ చ్చని తెలిపారు. జీలుగ, జనుము, పెసర, అలసం ద, బొబ్బర మొదలగు నవధాన్యాల ద్వారా భూమికి అవసరమైన పోషకాలు ఎక్కువ మొత్తంలో అందుతాయని చెప్పారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి నాణ్యమైన దిగుబడులను పెంచుకోవచ్చని తెలిపారు. రైతులు పచ్చిరొట్ట ఎరు



మాట్లాడుతున్న షేక్ గౌస్

వుల వినియోగంపై అవగాహన పెంచుకుని చైతన్య వంతులై అధిక దిగుబడి సాధించి లాభాల బాటలో పయనించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏదుల సుభద్ర రమేష్, నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య, బీసీఐ రైతులు గంగయ్య, విజయ్, రఘురాం, మారి సంస్థ ప్రతినిధులు హిమ బిందు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

3న శ్రీవిశ్వేశ్వరాలయ శంకుస్థాపన

హన్మకొండ కల్చరల్ : వరంగల్ శ్రీశైవ మహాపీఠం ఆధ్వర్యంలో వరంగల్ హంటర్‌రోడ్‌లోని గాయత్రి నగర్ శ్రీవిశ్వేశ్వరపురిలో శ్రీవిశ్వేశ్వరాలయం, కల్యా ణ మంటప నిర్మాణాన్ని పురస్కరించుకొని ఈనె లయ 3న శంకుస్థాపన మహోత్సవం నిర్వహిస్తున్నా మని ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండారు ఉమామహేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ముదిగొం డ విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు శ్రీపతి పండి తారాధ్యులు సతీష్‌చంద్ర శర్మ ఆదివారం ఒక సం యుక్త ప్రకటనలో తెలిపారు. బుధవారం శ్రీశోభకృ త్ నామ సంవత్సర వైశాఖ త్రయోదశి బుధవారం ఉదయం 7.30 గంటలకు శ్రీశైవ మహాపీఠాధిపతి శివశ్రీ అత్తలూరి మృత్యుంజయ శర్మచే శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని తెలిపారు. అనం తరం అన్నప్రసాదాల వితరణ కార్యక్రమం జరుగు తుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని కేసీ క్యాంప్, రామారం, భీమారం, కోమటిపల్లి, భద్రకాళినగర్, ఎర్రగట్టుగుట్ట, కిట్స్, హసన్‌పర్తి, చింతగట్టు ఏరియాల్లో సోమవారం సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆర్యసమాజ్‌లో ముగిసిన యోగా శిక్షణ

హసన్‌పర్తి : మండల కేంద్రంలోని ఆర్యసమాజ్‌లో వారం రోజుల పాటు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భం గా నిర్వాహకులు దేవయజ్ఞం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పురోహితు రాలు జోత్స్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. యోగా ద్వారా భగవంతుడి సాక్షా త్కారం ఎలా చేసుకోవాలో సూచించారు. యోగ ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. సమాజంలోని ప్రతిఒక్కరూ యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో పురోహితు లు రాం బ్రహ్మచారి, స్థానికులు గూడూరు రామ్మూ ర్తి, పోరండ్ల కుమారస్వామి, కాజీపేట వెంకటరమ ణ, తేరాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

హన్మకొండ: ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత కోరారు. హనుమకొండలోని కను కదుర్గ కాలనీలోని పార్కులో హైదరాబాద్ శ్రీకర హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత అర్థోపెడిక్ వైద్యశిబిరాన్ని ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ కొమురెల్లి రాకేష్‌తో కలిసి కార్పొరేటర్ వసం త ప్రారంభించి మాట్లాడారు. కనుకదుర్గ కాలనీ, ఎక్సైజ్ కాలనీ, భవాని నగర్, విజయ్‌పాల్ కాలనీ, ఇంద్రానగర్, వికాస్ నగర్ ఎన్జీవోస్ కాలనీ వాసులు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. మోకాళ్ళ నొప్పులు, నివారణ మార్గాలపై కాలనీల వాసులకు డాక్టర్ రాకేష్ అవగాహన కల్పించారు. కార్యక్రమం




వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వసంత

లో బీజేపీ జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేందర్‌రెడ్డి, కనుకదుర్గ కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి నారాయణరావు, ఎక్సైజ్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు భరత్‌బాబు, రవీందర్‌రెడ్డి, రామచం ద్రారెడ్డి, నారాయణరెడ్డి, కల్లూరి సోమిరెడ్డి, రాము లు, తిరుపతిరెడ్డి, అశోక్, జయప్రకాష్, మురళీకృష్ణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

ఖిలా వరంగల్: గవిచర్ల రోడ్డులోని ఎల గందుల అమృత స్మారక వృద్ధాశ్రమం లో వాసవీ క్లబ్స్ కేసీజీఎఫ్ డాక్టర్స్ వరంగల్, వాసవీ క్లబ్స్ ఇంటర్‌నేషనల్ వరంగల్ ఆధ్వర్యంలో ఆదివారం అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమా న్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ నరేష్‌కుమార్, సోమ శ్రీధర్



అన్నదానం చేస్తున్న నరేష్‌కుమార్

హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వాసవీ మాత జయంతి సందర్భంగా అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్‌కుమార్, వల్లా పృధ్వీరాజ్, రవీంద ర్, అశోక్, సుకేంద్రనాథ్, కృష్ణమూర్తి, ఆశ్రమ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, ఎలగందుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.